సూర్య
17వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
గురువారం 07, మార్చి 2024 పేజీలు - 8

# వీడియో కాన్ఫరెన్స్ ద్వార రైతు నేస్తం కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం






భువనగిరికలెక్టరేట్ మేజర్న్యూస్:తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానంతో సేవలు అందించడం కోసం రైతు నేస్తం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో 110 రైతు వేదికలలో హైద్రాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వార వర్చువల్ విధానంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావులతో కలసి ప్రారంబించారు. ఈ సందర్భంగా జిల్లాకు సంబందించి ఆలేరు మండల కేంద్రంలో రాష్ట్ర రోడ్డు, భవనాల,సినిమాటోగ్రఫి మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యతో కలసి పాల్గోని మంత్రి కోమటిరెడ్డి మాటలాడుతు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతులకు అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానంతో సేవలు అందించడం కోసం రైతు నేస్తం ప్రారంబించినట్టు తెల్పారు. ఈ పథకం ద్వార రాష్ట్రంలోని రైతులకు సీజనల్ వారిగా ఏప్పుడు ఏ ఎరువు వేయాలో, భూమి యొక్క సాంద్రత, పంటలకు సంబందించిన పూర్తి వివరాలు తెలుసుకోవచ్చునని తెల్పారు. పంటలపై బీమా సౌకర్యం కల్పించి రైతులకు ఏలాంటి బ్బందులు లేకుండ చర్యలు తీసుకుంటామని తెల్పారు. రైతుల సమస్యలకు సలహాలు,పండించిన పంట అమ్ముకునే విధానం ,పంట వేసిన నాటినుండి కోసే వరకు రైతులకు లాభసాటి ధర కల్పించడం తమ కర్తవయ్యం అని తెల్పారు. తెలంగాణలో 26 పంటలు పండే అవకాశం కలదని తెల్పారు. పంటలకు బీమా ఉంటే రైతులకు ఏలాంటి ఇబ్బందులు ఉండవు అని తెల్పారు. కాంగ్రేస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని తెల్పారు. కలెక్టర్ హనుమంతు మిగతా 2లో

# మునగాల జడ్పీటీసీగా నల్లపాటి ప్రమీల శ్రీనివాస్

## దేశిరెడ్డి జ్యోతి తెచ్చిన ఉత్తర్వుల పై హైకోర్టు నుండి స్టే పొందిన ప్రమీల

మునగాల,మేజర్న్యూస్:మునగాల జడ్పీటీసీ గా నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ కొనసాగాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల ఎన్నికల్లొ ఆమె పై ఓడిన దేసిరెడ్డి జ్యోతి ప్రమీల ఎన్నిక చెల్లదంటూ హుజూర్ నగర్ కోర్టు అశ్రయించగా ప్రమీల ఎన్నిక చెల్లదంటూ జ్యోతి ని జడ్పీటీసీ గా నియామకం చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. కాగా ఈ ఉత్వర్వుల ను సవాలు చేస్తూ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ హైకోర్టు ను ఆశ్రయించగా కోర్టు హుజూర్నగర్ తీర్పు పై స్టే విధించింది.



# మోత్కూర్ మున్సిపాలిటీని అభివృద్దిలో అగ్రగామిగా నిలుపుతాం

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి



మోత్కూర్, మేజర్న్యూస్ : మోత్కూరు మున్సిపాలిటీ అభివృద్ధి కోసం నిధులు కేటాయించడంతోపాటు అన్ని విధాలుగా సహకరించి అభివృద్ధిలో అగ్రగామిగా నిలుతామని రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి అన్నారు. బుధవారం భువనగిరిలోని వివేరా హోటల్ తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్, మోత్కూరు మున్సిపాలిటీ చైర్మన్ గుర్రం కవిత లక్ష్మి నరసింహారెడ్డి తమ కౌన్సిలర్లతో కలిసి మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మోత్కూర్లోని ప్రధాన రోడ్డును ఆర్ అండ్ బి శాఖ ద్వారా నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తామని చెప్పారు. మిగతా 2లో

## ప్రభుత్వమే రైతుల వద్దకు వచ్చి

# సమస్యలను పరిష్కరించేందుకే రైతు నేస్తం

## వీడియో కాన్ఫరెన్స్లో సీఎం రేవంత్, జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన






**నల్గొండ జిల్లా బ్యూరో**

ప్రభుత్వమే రైతుల వద్దకు వచ్చి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు రైతు నేస్తం పేరున వీడియో కాన్ఫరెన్ప్ ద్వారా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించే విధానాన్ని ప్రవేశపెట్టినట్లు రాష్ట్ర ముఖ్య మంత్రి తెలిపారు. బుధవారం ఆయన రైతులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించే వీడియో కాన్ఫరెన్స్ పద్ధతిని రైతు నేస్తం కార్యక్రమాన్ని ఆన్లైన్ ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ శాస్త్రవేత్తలతో రైతులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నేరుగా ముఖాముఖి మాట్లాడి సూచనలు, సలహాలు తీసుకోవచ్చని, దక్కి దున్నింది మొదలు పంట ఇంటికి వచ్చే వరకు రైతులకు అవసరమైన సూచనలు , సలహాలు తీసుకోవచ్చని అన్నారు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం. రఘునంద న్ రావు తదితరలు ఆన్లైన్ ద్వారా మాట్లాడారు. తిప్పర్తి నుండి జిల్లా కలెక్టర్ హరిచందన, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డీవో రవి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్, జెడ్పిటిసి పాశం రామ్ రెడ్డి, ఎంపీపీ ఎం. విజయలక్ష్మి, పిఎసిఎస్ అధ్యక్షులు సంపత్ రెడ్డి ఏవో సన్నీ రాజ్ తదితరులు పాల్గొన్నారు.


# మహాశివరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలి

## నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి



నల్గొండ టౌన్, మేజర్న్యూస్ : నల్గొండ పట్టణ పరిధిలోని పానగల్లో ఉన్న ఛాయా సోమేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించే మహాశివరాత్రి వేడుకలను వైభవంగా నిర్వహించాలని అందుకు తమ వంతుగా పూర్తి సహకారం ఉంటుందని నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం నల్గొండ ఆర్డీవో రవి, డిఎస్పి శివరాంరెడ్డితో కలిసి సంబంధిత పోస్టర్లను ఆవిష్కరించి ఏర్పాట్లను పరిశీలించారు. పురాతనమైన సోమేశ్వరాలయ అభివృద్ధికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో కృషి చేస్తామన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ గంట్ల అనంతరెడ్డి మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా ఈనెల 6వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ఆలయంలో పలు కార్యక్రమాలను నిర్వహిస్తు న్నామన్నారు. ఈనెల 8వ తేదీన ఆత్మలింగానికి అభిషేకాల అనంతరం రాత్రి 9 గంటలకు శివపార్వతుల కళ్యాణ మహోత్సవం ఉంటుందన్నారు. కళ్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజరై కళ్యాణ పట్టు వస్త్రాలను సమర్పించనున్నట్లు పేర్కొన్నారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరుకానున్న నేపద్యంలో అన్ని ఏర్పాట్లను వసతులను పూర్తి చేసామన్నారు. కార్యక్రమంలో నల్గొండ ఆర్డీవో రవి డిఎస్పి శివరాం రెడ్డి, నల్గొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, ట్రస్మ నాయకులు యానాల ప్రభాకర్ రెడ్డి, బోగరి బిక్షం, ఎండి అజీజ్, ఆలయ అర్చకులు ఉదయ్ కుమార్, అజయ్ కుమార్, డిఈ అశోక్, టూ టౌన్ సిఐ డానియల్ కుమార్, ఎస్సై రావుల నాగరాజు, రుద్రసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.





# కబడ్డీ పోటీల పోస్టర్ ఆవిష్కరణ



మేళ్లచెరువు, మేజర్‌న్యూస్ ః మేళ్లచెరువలో జరగబోవు మహాశివరాత్రి జాతర మహోత్సవంకు కొమ్మినేని బుచ్చిబాబు జివిఎం కీర్తి (సువర్ణ) సిమెంట్ ఇండస్ట్రీ ప్రైవేట్ లిమిటెడ్, రమేష్ పర్సనల్ మేనేజర్ కీర్తి (సువర్ణ) సిమెంట్ ప్రైవే ట్ లిమిటెడ్ గార్లతో రెండు తెలుగు రాష్ట్రాల కబడ్డీ (మెన్, వుమెన్) పోటీల పోస్టర్ ఆవిష్కరించారు.

మేళ్లచెరువులో జరగబోవు మహాశివరాత్రి జాతర మహోత్సవంకు ఎన్



శ్రీనివాసరావు ప్రెసిడెంట్ (వర్క్స్) , యూనిట్ హెడ్ మై హోమ్ సిమెంట్ ఇండస్ట్రీ ప్రైవేట్ లిమిటెడ్, నాగేశ్వర రావు జివిఎం మై హోం సిమెంట్ ఇండస్ట్రీ ప్రైవేట్ లిమిటెడ్ వారు రెండు తెలుగు రాష్ట్రాల కబడ్డీ (మెన్, ఉమెన్) పోటీల పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.

మేళ్లచెరువు మండల కేంద్రంలో ఈ నెల 8వ తేది నుండి 12 వరకు



జరగబోవు మహాశివరాత్రి పండల సందర్భంగా మొట్టమొదటి సారిగా రెండు తెలుగు రాష్ట్రాల కబడ్డీ మెన్ అండ్ వుమెన్ క్రీడల పోస్టర్‌ను ఐఆర్‌ఏ రియాలిటీ అధినేత పోషం నర్సిరెడ్డి, పోశం వీరారెడ్డి ఐఆర్‌ఏ రియాలిటీ, కబడ్డీ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యుల గార్ల ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేళ్లచెరువు కబడ్డీ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు భోగాల శంకర్ రెడ్డి, కూన్ రెడ్డి గురువారె డ్డి, మంద రవి, కొర్లపాటి నరేంద్ర, నరాల శెట్టి నిరంజన్, బీమా అవినాష్, ముడెం సాయి కిరణ్ రెడ్డి, దామెర సాయి, మేళ్లచెరువు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన బింగి బిక్షపతి

భువనగిరిరూరల్, మేజర్‌న్యూస్ ః మండల సరిదిలోని చందుపట్ల గ్రామములో ఇటీవల చనిపోయిన చిదరకంటి మల్లమ్మ,చాట్ల మారయ్య కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ సానియర్ నాయకులు బింగి బిక్షపతి తన వంతుగా 50కిలోల బియ్యంను ఆర్థిక సహాయంను అందించారు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పిట్టల వెంకటేష్, చిన్నం వెంకటేశ్,పులి రాజు,వేముల నరేష్ రెడ్డి తదితరులు పాల్గోన్నారు.



# రామలక్ష్మీపురంలో ఘనంగా సీతారాముల కళ్యాణం









కోదాడ, మేజర్ న్యూస్ : రామలక్ష్మీపురంలో సీతారాముల కళ్యాణం 12వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రధాన అర్చకులు నరగిరినాధుని మురళీకృష్ణమాచార్యులతో పాటు పలువురు వేద పండితుల ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించారు. అన్నదానం చేశారు. ఆలయ చైర్మన్ అన్నెం చిన వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ అన్నెం వెంకటరెడ్డి, సొసైటీ చైర్మన్ నలజాల శ్రీనివాస్, కొప్పుల వెంకట శేషగిరిరావు, కొప్పుల వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ బెల్లంకొండ బ్రహ్మం, కొప్పుల శ్రీనివాస్ రెడ్డి, కొప్పుల సుభాష్ రెడ్డి, అన్నెం పాపిరెడ్డి, అన్నెం నరసింహారెడ్డి, కోటిరెడ్డి, సుబ్బారెడ్డి, ఆదినారాయణరెడ్డి, సాగర్ రెడ్డి, వెంకటరెడ్డి, అంజిరెడ్డి, లక్ష్మారెడ్డి, సంజీవరెడ్డి, వీరనాగిరెడ్డి పాల్గొన్నారు.

# వీడియో కాన్ఫరెన్స్ ద్వార రైతు నేస్తం కార్యక్రమాన్ని ప్రారంబించిన సిఎం

(మొదటిపేజీ తరువాయి)

కే.జెండగే మాటలాడుతు వ్యవసాయ రంగంలో సాంకేతిక పద్దతులను రైతులు వాడుకోవడంతో మంచి ఫలితాలను చూస్తారని తెల్పారు.శాస్త్రవేత్తలతో రైతులు నేరుగా సలహాలు,సూచనలు కోసం సంప్రదించవచ్చునని తెల్పారు.కొత్త కొత్త వంగడాలు,పద్దతులు తెలియజెయడానికి రైతులు ఈ అవకాశలను అందుకోవాలని కోరారు. ఈ కార్యక్రమములో ఎంపీపీ నూతి రమేష్ రాజా,జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ,ఎంఆర్‌వో శ్రీనివాస్‌రెడ్డి,ఎంపిడివో జితేందర్‌రెడ్డి,శాస్త్రవేత్తలు అనిల్ కుమార్,వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గోన్నారు.

# మోత్కూర్ మున్సిపాలిటీని అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతాం

(మొదటిపేజీ తరువాయి)

మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని బజిలాపురం, కొండగడప గ్రామాల పరిధిలోను సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ జి.లక్ష్మి నరసింహారెడ్డి, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, బద్దం నాగార్జునా రెడ్డి, కౌన్సిలర్లు కూరేళ్ల కుమారస్వామి, కారు పోతుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# జిల్లా సహకార బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

## బ్యాంకు మేనేజర్ ఉప్పల రవీందర్ కుమార్



రామన్నపేట, మేజర్‌న్యూస్ : జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని, బ్యాంకు మేనేజర్ ఉప్పల రవీందర్ కుమార్ అన్నారు. మండలంలోని వెల్లంకి గ్రామంలోని రైతు వేదికలో బుధవారం నిర్వ హించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.సహకార బ్యాంకు ఆధ్వర్యంలో ఏటిఎం, యుపిఐ సేవలు కూడ అందుబాటులో ఉన్నాయని, ఆయన తెలిపారు. ఆన్‌లైన్ సేవలపై అప్రమత్తంగా ఉండి, అవగాహన పెంచుకోవాలని, ఆయన తెలిపారు.తక్కువ వడ్డీకే రుణాలుఇస్తున్నామని, బంగారం పై 9.90%, ఇతర వాటి పై 10.50 శాతానికి,మహిళా సంఘాలకు ఎస్ హెచ్ జి రుణాలు ఇస్తామని, ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని,ఉప్పల రవీందర్ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎర్రోళ్ల లక్ష్మమ్మ,మాజీ సర్పంచ్ తాళ్ళపెల్లి సత్తిరెడ్డి, బ్యాంకు సూపర్వైజర్ సాంబయ్య, ఎస్ హెచ్ జి,వి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపిడిఓ



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని కోమ్మాయిగుడం బుధవారం ఎంపిడిఓ భూక్యా యాకూబ్ నాయక్ జాతీయ ఉపాధి హామీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఫీడర్ చానల్ పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ఫీల్డర్ చానల్ పనులతో కూలీలకు పనులు కల్పించడంతో పాటుగా గ్రామ రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని, ఆయన అన్నారు. అనంతరం నర్సరీని సందర్శించి కూలీలకు, ఎంపిడిఓ భూక్యా యాకూబ్‌నాయక్ పలు సూచనలు చేశారు. ఏపిఓ పున్న వెంకటేశం, టిఏ హరికృష్ణ, గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఎదుగాని ఉపేందర్, ఫీల్డ్ అసిస్టెంటు, వరలక్ష్మి తదితరులు ఉన్నారు.

# నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐ, ఎస్ఐలకు సన్మానం

రామన్నపేట, మేజర్‌న్యూస్ : నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రామన్నపేట సిఐ వేంకటేశ్వర్లు, ఎస్ఐ మల్లయ్యలను, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మాజీ ఎంపిటిసి సింగల్ విండో డైరెక్టర్ కన్నెకంటి వెంకటేశ్వరా చారి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొమ్ము యాదయ్య, సింద్దం లింగయ్య, సుర్వీ హరిబాబు, యాదాసు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# స్వామివారి సేవలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం తన ఎంపీగా ఉన్నప్పుడు మాత్రమే అభివృద్ధి చెందిందన్నారు. భువనగిరి మాజీ ఎంపీ,బిజెపి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్. బుధవారం యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ ఎంపీ బూర వీరికి ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేసి అక్షింతలు అందజేయగా సూపరిండెంట్ రాజన్ బాబు లడ్డు ప్రసాదం అందజేశారు. నరసింహ దర్శనంతరం కొండక్రింది మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.బీబీనగర్ కి ఎయిమ్స్ సాధించిన ఘనత తనదే అన్నారు.తనకు ఓటు వేసి ఎంపీగా గెలిపిస్తే భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. వీరి వెంట జిల్లా కోశాధికారి కాదూరి అచ్చయ్య, శ్యామ్, ప్రవీణ్ తదితర బిజెపి శ్రేణులు ఉన్నారు.

# సర్వేషా మేకాదశి లక్ష పుష్పార్చన పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం మంగళవారం సర్వేషా మేకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో స్వామి అమ్మవారులకు ఘనంగా లక్ష పుష్పార్చన పూజలు ఆలయ ప్రధానార్చకులు, అర్చకులు, సుమారు గంట పాటు, ప్రధాన ఆలయంలోని ఆలయ ముఖమండపంలో లక్ష పుష్పార్చన పూజలు, పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం ఆలయ అర్చకులు చేపట్టారు. వేదపండితులు, వేద మంత్రోచ్చారణ చేత, సన్నాయి మేళం నడుమ ఆలయ సంప్రదాయం ప్రకారం ఈ ఉత్సవం శాస్త్రోక్తంగా జరిగింది.లక్ష పుష్పార్చన పూజల్లో పాల్గొన్న భక్తులకు, విశిష్టతను తెలియజేశారు. ఉదయం నిత్య కైంకర్యాలతో మొదలై రాత్రి శనోత్సవంతో ముగిశాయి. వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 15,75,110.

# నేటి నుంచి ఆరోగ్య మహిళా క్లినిక్

## మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

## డాక్టర్.శ్రీదేవి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు నేటి నుంచి ఆరోగ్య మహిళ క్లినిక్ ప్రారంభిస్తున్నట్లు డాక్టర్. శ్రీదేవి తెలిపారు. ప్రతి మంగళవారం గురువారం నిర్వహించ బడుతుందన్నారు. మండలంలోని మహిళలందరూ ప్రతి మంగళవారం, గురువారం హెల్త్ చెకప్ చేయించు కోవాలని ఆమె సూచించారు.

# విష జ్వరాలు రావడంతో మెడికల్ క్యాంపు ఏర్పాటు



హాలియా, మేజర్‌న్యూస్ : ఇబ్రహీంపేట గ్రామంలో విష జ్వరాలతో బాధపడుతున్న గ్రామ ప్రజలకు మెడికల్ క్యాంప్ ఏర్పాటుచేసిన ఎడవెల్లి అనుపమ నరేందర్ రెడ్డి హాలియా మున్సిపాలిటీ నందు ఇబ్రహీంపేట గ్రామంలో తీవ్ర జ్వరాలు ఒళ్ళు నొప్పులతో ఇబ్బందులు పడుతున్న గ్రామంలో ప్రతి ఒక్క కుటుంబంలో ఒకరిద్దరికి చోప్పనా జ్వరాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ మానసికంగ ఆర్థికంగా కరువులో ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని గ్రామ ప్రజల అవసరాల నిమిత్తం తెలుసుకొని హాలియా మున్సిపాలిటీ రెండో వార్డ్ కౌన్సిలర్ ఎడవెల్లి అనుపమ నరేందర్ రెడ్డి మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగినది. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొన్నారు, ఇలాంటి అవకాశాన్ని కల్పించినందుకు రెండో వార్డ్ కౌన్సిలర్ ఎడవెల్లి అనుపమ నరేందర్ రెడ్డికి ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

# రైతులకు ఎంతో మేలు రైతు నేస్తం

## డిసిసిబి డైరెక్టర్ కుంభం శ్రీనివాస్ రెడ్డి

- మండల కేంద్రంలోని రైతు వేదికలో వర్చువల్‌గా ప్రారంభం అయిన రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్
- రైతులందరూ వీడియో కాన్ఫరెన్స్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



మునుగోడు, మేజర్‌న్యూస్ : రైతులకు ఎంతో మేలు రైతు నేస్తం కార్యక్రమం అని డిసిసిబి డైరెక్టర్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం రాష్ట్రవ్యాప్తంగా నియోజక వర్గ కేంద్రాలలో ఉన్న రైతు వేదికల్లో రైతులకు సలహాలు, సూచనలు కోసం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రైతు నేస్తం కార్యక్రమాన్ని వర్చువల్ గా వీడియో కాన్ఫరెన్స్ సదుపాయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వమే రైతుల వద్దకు వచ్చి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు రైతు నేస్తం ప్రభుత్వం ప్రవేశ పెట్టిందన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులకు సీజనల్ వారిగా శాస్త్రవేత్తలు, అనుభవజ్ఞులైన వ్యవసాయ శాఖ అధికారులు ఇచ్చే సలహాలు సూచనలు అందిపుచ్చుకోవాలన్నారు. రైతులు విత్తన ఎంపిక, ఎరువుల వాడకం, వాతావరణంలో వస్తున్న మార్పుల అనుగుణంగా పంటల సాగు తదితర అంశాలపై సలహాలు సూచనలు రైతు నేస్తం ద్వారా రైతులకు అందుతాయి అన్నారు.ప్రతి రైతు రైతు నేస్తం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చండూరు ఆర్డీవో డి.సుబ్రహ్మణ్యం, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ఏ.ఎల్లయ్య, మునుగోడు వ్యవసాయ శాఖ అధికారి సుధగాని శ్రీనివాస్ గౌడ్, మునుగోడు ఎస్సై చందా వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు,వ్యవసాయ విస్తరణ అధికారులు మాధగోని నరసింహ గౌడ్ ,శశాంక,యాదగిరి ,ఎండీ వహీద్,దుర్గాభవాని, మౌనిక నియోజకవర్గంలోని వివిధ మండలాల వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

### రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో

# బిఎస్పీతో బిఆర్ఎస్ కలిసి పనిచేయడం హర్షణీయం



రామన్నపేట, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో రాబోయే పార్లమెంట్ ఎన్నిక ల్లో బిఎస్పీతో బిఆర్ఎస్ కలిసి పని చేయడం హర్షనియమని, బిఎస్పీ మండల ప్రధాన కార్యదర్శి నకరకంటి నర్సింహ్మా బుధవారం పత్రిక ప్రకట నలో తెలిపారు. తెలంగాణ రాజకీయాలలో ఈరోజు ఒక చారిత్రక సంఘటనకు సాక్షి భూతంగా నిలిచిం దని, గత కొంతకాలంగా సామాజిక న్యాయమే ధ్యేయంగా, బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా,బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో కొనసాగుతున్న బహుజన ఉద్యమం అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఒక కొత్త రూపం సంతరించుకున్నదాని అన్నారు. రెండు సంవత్సరాల కాలం పాటు నాటి అధికార బీఆర్ఎస్ పార్టీ పైన యుద్ధం చేసిన బిఎస్పీ రేపు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కలిసి పని చేస్తామని, ఇరు పార్టీల రాష్ట్ర అధినేతలు ప్రకటించడం రాజకీయాల్లో ఒక సంచలనంగా మారిందని నర్సింహ్మా అన్నారు.

# విద్యార్థులకు ప్యాడ్స్ పంపిణీ



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని కోమ్మాయి గుడంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవతరగతి విద్యార్థిని విద్యార్థులకు, రామన్నపేట పట్టణానికి చెందిన, గోదాసు బాలనర్సయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు గోదాసు రాఘవేంద్ర ప్యాడ్స్ పౌచ్ జామెంట్రీ బాక్స్ రెడ్ అండ్ బ్లూ పెన్స్ పెన్సిల్స్ తదితర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట విజయ వెంకన్న, గోదాసుగ్రీవులు,ఉపాధ్యాయులు బొక్క వెంక రెడ్డి,కట్ట మల్లయ్య, సీనా రెడ్డి, సరోజ, విద్యార్థులు పాల్గొన్నారు.

### కేంద్ర చేనేత జోలి శాఖ సహాయ

# మంత్రిని కలిసిన పోచంపల్లి చేనేత నాయకులు




భూధాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : హైదరాబాదులోని ఎన్ సిఐ సెంటర్లో జరిగిన చేనేత కళాకారులు, హస్త కళాకారులు తో కేంద్ర జోలిశాఖ మంత్రి పీయూష్ గోయల్ వర్చువల్ గా, కేంద్ర జౌళి శాఖ సహాయ మంత్రి వందన జరదోషిని ప్రత్యక్షంగా జరిపిన సమావేశంలో పోచంపల్లి నుండి చేనేత నాయకులు చేనేత వ్యాపారవేత్త తడక రమేష్ ఈ సమావేశానికి హాజరై సహాయ శాఖ మంత్రి ప్రత్యక్షంగా ఆయన కలిసి ప్రధానమంత్రి మోడీ తెలంగాణ కోసం మంజూరు చేసిన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సెంటర్ ని భూదాన్ పోచంపల్లి మండలంలోని కనుముకుల గ్రామంలోని హ్యాండ్లూమ్ పార్కులో ఏర్పాటు చేయాలని ఆమెను కోరారు.చేనేత కార్మికులకు నైపుణ్యం పై ఇస్తున్న శిక్షణను మరింత పెంచి వారిని అన్ని రంగాలలో శాస్త్రీయ సాంకేతిక సహాయాలు అందించాలని వీవర్ సర్వీస్ సెంటర్ డిప్యూటీ డైరెక్టర్ అరుణ్ కుమార్ తో కలిసి ఆమెకు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆమెకు చేనేత శాలువా తో ఘనంగా సత్కరించారు.

సూర్య

07-03-2024 గురువారం

# వాసవి క్లబ్ విజయం ఆధ్వర్యంలో లక్కీ డ్రా





కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : వాసవీ క్లబ్ విజయం కోదాడ ప్రెసిడెంట్ గుండా ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో మహాలక్ష్మి శారీస్ అండ్ డ్రెస్సు వారి దీపావళి, దసరా లక్కీ డ్రా తీశారు. మొదటి బహుమతి వనపర్తి వనజ రూ. 5 వేలు నగదు బహుమతి, రెండో బహుమతి జెకియా (మిర్యాలగూడ) 20 గ్రాముల సిల్వర్ కాయిన్, తృతీయ బహుమతి అంజలి కుక్కర్ గెల్చుకున్నట్లు తెలిపారు. యాదా కిరణ్, జె చిన్న దుర్గాప్రసాద్, జె రాధిక, చల్లా లక్ష్మీనర్సయ్య, బండారు శ్రీనివాసరావు, ఎం ఎస్ విద్యా సంస్థల సీఈఓ ఎస్ ఎస్ రావు, చీదెళ్ళ కోటేశ్వరరావు, కవిత, జవ్వాజి వెంకట రామారావు, గాదంశెట్టి శ్రీనివాసరావు, చీదెళ్ల హనుమంతరావు, భవాని, తోట రమేష్, గుండా వెంకన్న పాల్గొన్నారు.

# తొగర్రాయిలో మహాశివరాత్రి వేడుకలు

## పోస్టర్ల ఆవిష్కరణ




కోదాడ , మేజర్ న్యూస్ : తొగర్రాయి గ్రామంలోని కాకతీయ రాజుల కాలానికి చెందిన ప్రాచీన దేవాలయం భ్రమరాంబిక సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో జరిగే ఉత్సవాల పోస్టర్లు ఆవిష్కరించారు. నేటి నుంచి 11 వ తేదీ వరకు మహాశివరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ యాదా శ్రీనివాసరావు, వేణుగోపాల స్వామి ఆలయ చైర్మన్ అమరనాయిని వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ దొంగల లక్ష్మీనారాయణ తెలిపారు. నందుల లక్ష్మీనరసింహ శాస్త్రి, యాదా హనుమంతరావు, చిల్లా వెంకటేశ్వర్లు, యాదా సురేష్, గుండపునేని ప్రభాకర్, బాలెబోయిన చిన్న వేలాద్రి, మధు, సింగరయ్య పాల్గొన్నారు.

# 20వ రోజుకు చేరిన క్రైస్తవుల ఉపవాస దీక్షలు

కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : నయానగర్ బాప్టిస్ట్ చర్చి పాస్టర్ ఏసయ్య ఆధ్వర్యంలో క్రైస్తవుల ఉపవాస దీక్షలు 20వ రోజుకు చేరుకున్నాయి. పాస్టర్ ఏసయ్య ఆధ్వర్యంలో టెన్త్, ఇంటర్ విద్యార్థుల కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సంఘ భక్తులు భారీగా హాజరయ్యారు.



# అంగరంగ వైభవంగా శివాలయ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం



తిరుమలగిరి(సాగర్), మేజర్‌న్యూస్ ః మండలంల్నో రంగుండ్ల గ్రామంలోని రంగమ్మ గుండ్లలలో నూతనంగా వెలసిన శ్రీశ్రీశ్రీ భగుడు పంచాయితన శివాలయంలో నూతన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా వే ద పండితులు మంత్రోచ్ఛరణల మధ్య గణపతి లక్ష్మి న ర్సింహ్మ స్వామి నాగరాజు, నంది శివలింగం తదితర విగ్రహాలను ప్రతిష్టచేసి భక్తి శ్రద్దలతో ప్రాణ ప్రతిష్ట గావించారు. తదుపరి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి సూర్యభాషానాయక్, ఎంపిపి అంగోత్ భగవాన్ నాయక్, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు ఆంగోత్ బాలునాయక్, మాజీ సర్పంచ్ లీలావతి కోట్యానాయక్, మాజీ ఉప సర్పంచ్ బాబురావు, ఇరిగేషన్ రిటైర్డ్ అధికారి సర్దార్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఆంగోత్ పాండు నాయక్, యూత్ అధ్యక్షుడు నరి నాయక్, గ్రామ పెద్దలు హరి నాయక్, మంగ్తానాయక్, గోపాలకృష్ణ , భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయ ప్రాంగణంలో నూతన అన్న ప్రసాద భవనం ప్రారంభం



బీబీనగర్,మేజర్,న్యూస్ః మండలంలోని వెంకిర్యాల గ్రామంలో గల శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయ ప్రాంగణంలో అన్న ప్రసాద భవనం నిర్మాణానికి హైదరాబాద్‌కు చెందిన లింగ ఉషారాణి దంపతుల సహకారంతో సుమారు 25 లక్షల సొంత నిధులతో నిర్మాణం చేసి వారి చేతుల మీదగా బుధవారం అన్న ప్రసాద భవనం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ రాచమల్ల లక్ష్మీపద్మావతిశ్రీనివాస్‌లు మాట్లాడుతూ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయం అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయమని అన్నారు.తను బాధ్యతతో కృషి చేసి ఆలయాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని అన్నారు.అనంతరం అన్న ప్రసాద భవన నిర్మాణ దాతలను కమిటి సభ్యులు శాలువ ఘనంగా సన్మానం చేసి కృజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కసిరెడ్డి వెంకటరెడ్డి,విజయ భాస్కర్,జిట్టా సుధాకర్,సోము రమేష్,డబ్బిగారి రాజేశ్వర్,ఆలయ అర్చకులు శ్రీనాథు శర్మ,ఎలమంచి పవన్ శర్మ,యాకరి యాదగిరి,మంద లక్ష్మీనారాయణ,మడుపు రాకేష్,పూస కృష్ణ,కొండం స్వామి,సాంబ లక్ష్మీయ్య,రాజు,సాగర్,భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# లోకాయుక్త ఆదేశాలు అమలుచేయడం లేదని ఫిర్యాదు

## సామాజిక కార్యకర్త సయ్యద్ బషీరుద్దీన్



కోదాడ, మేజర్ న్యూస్ : లోకాయుక్త ఆదేశాలు అమలుచేయడం లేదని సామాజిక కార్యకర్త సయ్యద్ బషీరుద్దీన్ హైదరాబాద్ ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కోదాడ పెద్ద మస్జిద్ షాపింగ్ కాంప్లెక్స్ షాపులను బహిరంగ వేలం ద్వారా అర్హులకు కేటాయించాలని లోకాయుక్త ఇచ్చిన తీర్పును అమలుచేయడం లేదని వాపోయారు. ఎప్పుడో అద్దెకు తీసుకున్నవారు నామమాత్రపు అద్దెలు చెల్లించడం వలన వక్ఫ్ బోర్డు ఆదాయానికి గండిపడుతుందన్నారు. సామాన్యులకు షాపులు కిరాయికి దొరకక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మరలా బహిరంగ వేలం ద్వారా షాపులు కేటాయించాలని ఫిర్యాదు పత్రంలో పేర్కొన్నట్లు వివరించారు.

# ప్రభుత్వ పథకాలను అందజేసిన పిఎసిఎస్ బ్యాంక్ చైర్మన్



భువనగిరిరూరల్, మేజర్‌న్యూస్ ః “ఆరు గ్యారంటి”పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అమలు చేస్తున్న సందర్భంగా ఇటీవల గృహజ్యోతి పథకం కింద అందిస్తున్న 200 యూనిట్ల లోపు వారికి ఉచిత కరెంట్ బిల్లులను గ్రామములోని అర్హులైన వారికి పిఏసిఎస్ బ్యాంక్ చైర్మన్ మందిడి నర్సింహరెడ్డి ఆధ్వర్యంలో అందజేసారు.ఈ సందర్భంగా అర్హులైన లబ్దిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, స్దానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డికి ధన్యవాదంలు తెల్పారు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బింగి బిక్షపతి,గ్రామ శాఖ అధ్యక్షులు పిట్టల వెంకటేశ్,మాయ వీరాస్వామి,చిన్నం వెంకటేశ్,దంతూరి నర్సయ్య, చిన్నం దానయ్య పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ ఆద్వర్యంలో

# 10 కోట్ల మందికి ఉజ్వల పథకం

## – మాజీ ఎంపి బూర నర్సయ్య గౌడ్



భువనగిరి మేజర్‌న్యూస్ఃకలకత్తాలో జరిగిన ప్రదాన మంత్రి నరేంద్రమోడీ వర్చువల్ ప్రసంగాన్ని డ్వాక్రా మహిళలు మరియు బిజెపి నాయకులు బుదవారం భువనగిరి పట్టణంలోని ఎంఎన్‌ఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన ఎల్‌ఈడి స్క్రీన్ ద్వార వీక్షించినారు.ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధులుగా మాజీ ఎంపి బూర నర్సయ్య గౌడ్,డాక్టర్ పడాల ప్రియదర్శిని మరియు జిల్లా బిజెపి అధ్యక్షులు పాశం భాస్కర్ పాల్గోని మాటలాడుతు దేశంలోని 10కోట్ల మంది పేదలకు నరేంద్ర మోడీ ఉజ్వల పథకం ద్వార గ్యాస్‌ను ఉచితంగా అందిస్తున్నారని తెల్పారు.ప్రదాన మంత్రి అవాజ్‌యోజన పథకం ద్వార 4 కోట్ల మందికి ఉచిత ఇండ్లు నిర్మాంచినదని తెల్పారు.చట్టసభలలో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు అందించినారని తెల్పారు.ముస్లీం మహిళల కోసం త్రిపుల్ తలాక్‌ను రద్దు చేసాని,రాష్ట్రపతిగా ద్రౌపతి ముర్మును చేయడం,బేటి పడావో,బేటి బచవో,సుకన్య సమృది,ఇలాంటి ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేస్తున్నారని తెల్పారు.ఈ కార్యక్రమములో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతంశెట్టి రవింధర్,దాసరి మల్లేశం,జగన్‌మోహన్‌రెడ్డి,నర్ల నర్సింగ్‌రావు,చందా మహేందర్ గుప్తా,సూర్వి లావణ్య,వైజయంతి,చంద్రశేఖర్,నీలం రమేష్, పాదరాజు ఉపాశంకర్‌రావు,రత్నపురం బలరాం,ఉదయగిరి విజయకుమార్, నరాల రాజు, ఊదరి సతీష్ తదితరులు పాల్గోన్నారు.

# 5784 గృహాలకు గృహజ్యోతి పథకం వర్తింపు

శాలిగౌరారం మేజర్ న్యూస్ ః మండ లంలో 5784 గృహాలకు గృహజ్యోతి పథకం వర్తించిందని మండల విద్యుత్ ఎఈ జి. శ్రీధర్ తెలిపారు. బుధవారం శాలిగౌరారం లో వినియోగదారుల ఇళ్లకు వెల్లి మీటర్ రీడింగ్ తీసి గృహ జ్యోతి పథకం వర్తించిన వారికి జీరో బిల్లులను అందజేసి మాట్లాడారు. గృహజ్యోతి పథకం వర్తించని వారు రేషన్ కార్డు, ప్రజా పాలన దరఖాస్తు నెంబరు, ఆధార్ కార్డు నెంబర్‌ను తీసుకొని ఎంపీడీవో కార్యాలయంలో అందించి ధృవీకరణ పత్రాన్ని స్థానిక విద్యుత్ కార్యాలయంలో అందించాలని కోరారు.

# భువనగిరికి ఎమ్మెల్యే ఐతే 101 కొబ్బరికాయలు కొట్టుతా

## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి



భువనగిరిటౌన్ మేజర్‌న్యూస్ఃఇటివల జరిగిన శాసన సభ ఎన్నికల సందర్భంగా తాను ఎమ్మెల్యే ఐతే 101 కొబ్బరి కాయలు కొట్టుతానని భువనగిరి మున్సిపాలిటి పరిదిలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి మొక్కుకున్నారు.ఆ తల్లి తన మొక్కును తీర్చినందుకు బుదవారం అట్టి దేవాలయంలో 101 కొబ్బరి కాయలను కొట్టి తన మొక్కును తీర్చుకున్నారు.ఈ సందర్భంగా దేవాలయం చైర్మన్ తోటకూర వెంకటేశ్ యాదవ్ ఎమ్మెల్యేను ఘన స్వాగతం పలికినారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం ఆలయ కమటీ ఎమ్మెల్యేకు తీర్దప్రసాదాలు అందజేసారు. ఈ కార్యక్రమములో భువనగిరి ఎంపిపి నరాల నిర్మాల, తోటకూర విజయలక్ష్మి, కౌన్సిలర్ వడిచర్ల లక్ష్మి కృష్ణ యాదవ్ తదితరులు పాల్గోన్నారు.

### రంజాన్ మాసం సందర్బంగా

# మసీదుల వద్ద శానిటేషన్, లైట్స్ ఏర్పాటు చేయాలి

### - ఎమ్మెల్యే కుంభం



భువనగిరి మేజర్‌న్యూస్ఃఈనెల 12వ తేదిన రంజాన్ మాసం ప్రారంబం అవుతున్న సందర్బంగా ముస్లీం పెద్దలు బుదవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యలయంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డిని కలసినారు.ఈ సందర్బంగా వారు మాటలాడుతు భువనగిరి పట్టణంలోని అన్ని మసీదుల వద్ద శానిటేషన్ పనులు మరియు లైట్స్ ఏర్పాటు చేయాలని కోరగా.వెంటనే సందింత అధికారులతో మాటలాడి ఆదేశాలను జారిచేసారు.ఈ పవిత్ర రంజాన్ సందర్బంగా ప్రతి ముస్లీం సోదరులు సంతోషంగా గడపాలని ,అందరికి రంజాన్ శూభాకాంక్షలు తెల్పారు.ఈ కార్యక్రమములో భువనగిరి మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,భువనగిరి పట్టణ కాంగ్రేస్ అధ్యక్షులు కూర వెంకటేశ్,నాయకులు మజహర్,ఎండి ముజుంబిల్,లైక్ అహ్మద్,యూనిస్,షకిల్,ఎజాజ్ తదితరులు పాల్గోన్నారు.

# సిపిఎం కల్లూరి మల్లేశం నుండి రక్షణ కల్పించాలి

### - దొడ్డి సుమన్

భువనగిరి మేజర్‌న్యూస్ఃగత 5 సంవత్సరాల క్రితం అనంతారం స్టేజీ వద్ద జరిగిన



యాక్సిడెంట్‌లో దొడ్డి సుమన్ మరియు మదిరె మహేష్‌లు మరణించారు.ఈ సందర్బంగా సిపిఎం కల్లూరి మల్లేశం(అడ్వకేట్) ఇట్టి కేసును తీసుకుని తమకు నేటికి న్యాయం చేయలేదని కోరుతు కుటుంబ సభ్యులు భువనగిరి పట్టణంలోని సిపిఎం ఆఫీసు ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్బంగా కుటుంబ సభ్యులు మీడియాతో మాటలాడుతు తమకు రావలసిన పరిహరంను ఇవ్వాలని కోరగా,నేటికి ఇవ్వడంలేదని తెల్పారు.ఇట్టి విషయంను సిపిఎం పార్టీ పెద్దలకు జనవరి-16వ తేదిన లిఖిత పూర్వకంగా తెలియజేసామని తెల్పారు.సిపిఎం అంటే పేదల పార్టీ అని,పేద సమస్యల పక్షాన ఉండి పోరాడుతుందని ,కాని తమలాంటి పెదలకు అన్యాయం చేస్తున్న మల్లేశంపై చర్యలు తీసుకోవాలని కోరారు.కేసు క్లీయర్ కాకపోతే తమకు ఎన్‌ఓసి ఇస్తే,తాము ఇతర అడ్వకేటును పెట్టుకుని పోరాడుతామని అన్న ,తమకు ఎన్‌ఓసి కూడ ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్త పరిచినారు.ఇకనైన సిపిఎం పెద్దలు తమకు న్యాయం చేయాలని దొడ్డి సుమన్ కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

### ఏవియేషన్ ఇంటర్నేషనల్ యూనివర్సిటి నుండి

# గౌరవ డాక్టరేట్ అందుకున్న చింతపల్లి శ్రీనివాస్ గౌడ్




దేవరకొండ మేజర్ న్యూస్ ః మండలంలోని కొమ్మపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్‌కు ఏవియేషన్ ఇంటర్నేషనల్ యూనివర్సిటి న్యూఢిల్లీ, గ్లోబల్ హ్యూమన్ రైట్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ శాంతి సమావేశంలో వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన వారికి విశిష్ట గౌరవ డాక్టరేట్ కేటాయించారు. రవీంద్ర భారతిలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. శ్రీనివాస్ గౌడ్ సామాజిక సేవలో 25 సంవత్సరాల సేవలు పరిశీలించి గుర్తించి 14 సంవత్సరాలు జూనియర్ లెక్చరర్‌గా విశిష్ట కృచి చేసినందుకు అవార్డును అందించారు. ఈ అవార్డును అందించిన వారిలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, హెచ్‌ఆర్‌టి ఇంటర్నేషనల్ చైర్మన్ డాక్టర్ హెచ్‌ఆర్ రెహ్మాన్, జిహెచ్‌ఆర్‌టి ఇంఛార్జ్ రేణుక లింగాల, ప్రెసిడెంట్ నైనంపల్లి శ్రీను, సెక్రటరీ పరంజిత్ సింగ్, నలీమా ఫాతిమా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ నా సామాజిక సేవలను గుర్తించి అవార్డు అందించిన వారికి కృతజ తలు తెలిపారు.

# స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచిన తోటి స్నేహితులు



మోత్కూర్ మేజర్ న్యూస్ ః రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన స్నేహితుని కుటుంబానికి తోటి స్నేహితులు అండగా నిలిచారు. మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామానికి చెందిన ఎర్రబెల్లి పరశురాం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. 2006-07 బ్యాచ్‌కు చెందిన అతని స్నేహితులు కుటుంబానికి అండగా నిలవాలన్న ఆలోచనతో తలాకొంత వేసుకొని రూ. 30 వేలు సేకరించారు. పరశురాం కుటుంబ సభ్యులను పరమార్శించి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రూ. 30 వేల ఆర్థిక సహాయాన్ని పరశురాం భార్య పిల్లలకు అందచేశారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు కూరెళ్ల రమేష్, కూరెళ్ల విష్ణు, చుక్క అశోక్, కూరెళ్ల పరమేశ్వరి, కూరెళ్ల సురేష్, బొడ్డు యాదగిరి, బందెల రవి, లగ్గాల నరేష్, చిప్పలపల్లి సోమన్న, ఎడ్ల తిరుమలేష్, అన్నెపు సుజాత, దాసర సుస్మిత, చిప్పలపల్లి ఎలేంద్ర, కూరెళ్ల సునిత పాల్గొన్నారు.

# ధరణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన

నల్గొండ జిల్లా బ్యూరో



బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఆన్లైన్ ద్వారా రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ విధానాన్ని ప్రారంభించగా తిప్పర్తి రైతు వేదికలో ఈ కార్యక్రమంలో పాల్గొనే నిమిత్తం వచ్చిన జిల్లా కలెక్టర్ ముందుగా తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ధరణి వెబ్‌సైట్లోని ధరఖాస్తులు, ఫైళ్ల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం కార్యాలయ ఆవరణలో సైదు బాయి గూడెంకి చెందిన దివ్యాంగురాలు జక్కాలక్ష్మి తనకు రేషన్ కార్డు కావాలని జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు ఇవ్వగా జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డీవో రవి, తిప్పర్తి తహసిల్దార్ స్వప్న, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్పీ-బీఆర్ఎస్ పార్టీల మధ్య పొత్తు సిగ్గుచేటు

### కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు పోలే జయకుమార్



నల్లగొండ: బీఎస్పీ-బీఆర్ఎస్ పార్టీల మధ్య పొత్తు సిగ్గుచేటను కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు పోలే జయకుమార్ విమర్శించారు. బుధవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కెసిఆర్ దొరల పాలనపై నిరంతరం విమర్శలు చేసి, గత ప్రభుత్వ విధానాలను ఎండగట్టిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు ఇప్పుడు కెసిఆర్ లో కనిపించే మంచి ఏమిటని ప్రశ్నించారు. బీఎస్పీ పార్టీని కెసిఆర్ దగ్గర తాకట్టు పెట్టాడని ధ్వజమెత్తారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విధానాల వలన గత శాసనసభ ఎన్నికల్లో బీఎస్పీ రాష్ట్రంలో ఒక్క సీటు కూడా గెలవలేదని అన్నారు. బీఎస్పీ- బీఆర్ఎస్ పొత్తు వలన కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి నష్టం లేదని పేర్కొన్నారు. ఎల్ఆర్ఎస్ పై బిఆర్ఎస్ పార్టీ ఆందోళనలు చేయడం సిగ్గుచేటని ధ్వజమెత్తారు.బీఆర్ఎస్ ప్రభుత్వమే ఎల్ఆర్ఎస్‌ను తీసుకు వచ్చిందని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని విధాలుగా దోపిడికి పాల్పడిందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే జీర్ణించుకోలేక బీఆర్ఎస్ అనేక ఆరోపణలు చేస్తున్నదని విమర్శించారు. ఈ విలేకరుల సమాజంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిడికార్తిక్, తోలకొప్పుల గిరి, కత్తుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఖాతాదారులు బ్యాంకు సేవలను వినియోగించుకోవాలి

## ఏపీజీవి బ్యాంక్ ఛైర్మన్ కె.ప్రతాపరెడ్డి

## చేనేత రుణాల చెక్కుల పంపిణీ





భూధాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు సేవలను ఖాతాదారులు వినియో గించుకోవాలని బ్యాంకు ఛైర్మన్ కె.ప్రతాపరెడ్డి అన్నారు. బుధవారము భూదాన్‌పోచంపల్లి మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీ ణ వికాస్ బ్యాంక్ పోచంపల్లి శాఖ ఆధ్వర్యంలో రూ.1.50 కోట్ల చేనేత రుణాల చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఏపీజీవీబీ బ్యాంక్ ఛైర్మన్ కే.ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు జ్యోతి ప్రజ్వలన చేశారు.పోచంపల్లి బ్రాంచ్ రూ.100కోట్ల మైలురాయి దాటిన సందర్భంగా ఆయన కేక్ కట్ చేశారు. అనంతరం 75 మంది చేనేత కళాకారులకు ఆయన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికులను ప్రోత్సహించడములో ఏపీజీవీ బ్యాంకు ఎల్లప్పుడు ముందుంటుందని తెలిపారు. తీసుకున్న ఋణాలను సక్రమంగా చెల్లించిన యెడల తిరిగి వారందరికి ఎక్కువ మొత్తంలో ఋణాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ తెలంగాణలోని 5 జిల్లాలలో ఖమ్మం, నల్లగొండ, వరంగల్, మెదక్, మరియు మహబూబ్నగర్ మరియు ఉత్తరాంధ్రలోని విశాఖపట్నం, విజయనగరం మరియు శ్రీకాకుళం లో పనిచేస్తున్నదని, ఈ బ్యాంకులో కేంద్ర ప్రభుత్వము 50 శాతం,స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 35 శాతం,మరియు రాష్ట్ర ప్రభుత్వము 15 శాతం వాటాలు కలిగిన పూర్తి ప్రభుత్వ బ్యాంకు అని తెలిపారు.ఈ బ్యాంకు 79 లక్షల మంది ఖాతాదారులతో 7500 గ్రామాలలో విస్తృతమైన సేవలిందిస్తూ 56 వేల కోట్ల వ్యాపారాన్ని కలిగి ఉన్నదని అన్నారు.అలాగే 31 మార్చి 2023 నాటికి 1,047 కోట్ల నికర లాభాన్ని ఆర్జించి 5,757 కోట్ల రిజర్వులతో చాలా పటిష్ఠమైన బ్యాంకు అని అన్నారు. బ్యాంకులో విరివిగా గృహ ఋణాలు ప్రాసెసింగ్ చార్జీలు లేకుండా మరియు అన్ని వాణిజ్య బ్యాంకుల కన్నా తక్కువ వడ్డీతో వ్యాపార ఋణాలు, ముద్ర ఋణాలు, స్టాండప్ ఇండియా కింద ఋణాలు, పంట పెట్టుబడి ఋణాలు, మహిళా స్వయం సహాయక బృందాలకు ఋణాలు, వ్యవసాయ అనుబంధ రంగాలైన గొర్రెల పెంపకం, గేదెలు, ఆవుల కొనుగోలుకు ఋణాలు, చేనేత వృత్తిదారులకు విశ్వకర్మ లబ్ధిదారులకు ఋణాలు, హెల్త్ కేర్ ఋణాలు, వ్యవసాయ యాంత్రీకరణ మరియు పెట్టుబడి రుణాలు, అగ్రి ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ గ్రామీణ గిడ్డంగుల నిర్మాణానికి ఋణాలను, మంజూరు చేస్తున్నట్లు మహిళా సాధికారిక దిశగా కూడా బ్యాంకు ముందుందని అన్నారు.స్వయం సహాయక బృందాలకు మన రాష్ట్రములోనే అత్యధికసంఘాలకు ఋణ సదుపాయం కల్పించి అగ్రస్థానములో నిలవడం జరిగింది. అలాగే అప్పుడు 20 లక్షల వరకు పూచికత్తు లేని ఋణాలను మహిళా సంఘాలకు ఇస్తున్నామన్నారు.విధ్యార్థులను ప్రోత్సహించే దిశగా తక్కువ వడ్డీకి స్థానిక విద్యా సంస్థలలో మరియు విదేశాలలో చదువుకొనే విద్యార్థులకు విద్యా ఋణాలను అందిస్తున్నామన్నారు. రైతులకు మరియు స్వయం ఉపాధి పొందే యువతకు ట్రాక్టరు కొనుగోలుకు, కార్లు, క్యాబ్స్ కొనుగోలుకు ఋణాలను ఇస్తున్నామన్నారు.ఇక వాణిజ్య బ్యాంకులకు ధీటుగా మొబైల్ బ్యాంకింగ్, ఇంటర్నెట్ బ్యాంకింగ్, ఎ.టి.యం.లతో కూడిన సౌకర్యాలను అందిస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల ఖాతాదారులు బ్యాంకు సేవలు నిమిత్తమై గ్రామాలలో బ్యాంకు మిత్రల పేరుతో బ్యాంకింగ్ సౌకర్యాలను వారి గ్రామాలలోనే విజయవంతంగా అందిస్తున్నామని ఖాతాదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే వివిధ రకాలైన భీమా పథకాలు అతి తక్కువ ప్రీమియంతో అందుబాటులో ఉన్నాయని ముఖ్యంగా పి.యం. జె.జె.బి.వై. ఎస్.బి.వై., ఎ.పి.వై., భీమా పథకాల లో చేరి ఆపద సమయములో లబ్దిపొందాలని కోరారు. యువ సిబ్బందితో అత్యద్భుతమైన సేవలందిస్తున్న ఏపీజీబీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు భువనగిరి రీజినల్ మేనేజరు పి.సమత, పోచంపల్లి బ్రాంచ్ మేనేజర్ ఆకుల కిరణ్ సింహ,సిబ్బంది బి.నిఖిల్ కుమార్, కె.మౌనిక, కార్తీక్ ,అంజయ్య, ఖాతాదారులు పాల్గోన్నారు.

# పోచంపల్లిని సందర్శించిన విదేశీ బృందం





భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : కొలంబియా దేశానికి చెందిన 9 మంది టూరిస్ట్‌ల బృందం భారతదేశ పర్యటనలో భాగంగా బుధవారం పోచంపల్లిని సందర్శించారు. ఈ సందర్భంగా చేనేత కళాకారుల పని తీరును రంగులు అద్దడం, మగ్గంపై చీర నేసే పద్ధతిని వారు తిలకించారు. అనంతరం టూరిజం పార్కు, చేనేత సహకార సంఘంతో పాటు వివిధ దుకాణ సముదాయాలను సందర్శించారు. చేనేత వస్త్రాలను కొనుగోలు చేశారు. వీరికి టూరిస్ట్ గా మధు మార్గదర్శకం చేశారు.

# ధరణి సమస్యలను పరిష్కరించడంపై పర్యవేక్షించిన కలెక్టర్



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : ధరణి సమస్యలను పరిష్కరించడంపై కొనసాగుతున్న చర్యలను జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు బుధవారం అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ధరణి సమస్యలపై మాట్లాడుతూ ధరణిలో అనేక మాడ్యుల్స్ కలెక్టర్ల వద్ద ఉండటం వల్ల పని ఒత్తిడి వల్ల కాస్త ఇబ్బందులు కలిగాయని, ఇప్పుడు ఆర్డీవో, తహసీల్దార్లకు కొన్ని మాడ్యూల్స్ ఇవ్వడం వలన చాలా వెసులుబాటు జరిగిందని తెలిపారు. ఇప్పుడు డిలీట్ ఆప్షన్ కూడా అందుబాటులోకి రావడం వలన సమస్యలు పరిష్కారం వేగవంతం అవుతుందని అన్నారు. భూ సమస్య పరిష్కారం కోసం వచ్చిన రౌతు అనిత అనే మహిళ యొక్క భూ సమస్యను అక్కడికక్కడే కలెక్టర్ పరిష్కరించారు. మరి కొంతమంది సమస్యలు పరిష్కరించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మందడి మహేందర్ రెడ్డి, డిపిఆర్ఓ రమేష్, డిటి ధరావతు లాలు, సీనియర్ అసిస్టెంట్ చెన్న కృష్ణారెడ్డి, ఆర్ఐలు దైద స్వప్న, సుందరి మట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రైతు నేస్తం కార్యక్రమం పై విస్తృతంగా అవగాహన కల్పించాలి

## – జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : రైతు నేస్తం కార్యక్రమంపై విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు అన్నారు. బుధవారం రాష్ట్రంలోని 110 రైతు వేదికలలో రైతునేస్తం అనే కార్యక్రమాన్ని హైదరాబాదు నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వర్చువల్ విధానంలో సిఎం ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టువిక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రైతులకు అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానంతో సేవలు అందించడం కోసం రైతు నేస్తం అనే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని, ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని రైతులకు సీజనల్ వారిగా ఎప్పుడు ఏ పంటలు వేయాలి ఏ ఎరువులు వేయాలి భూమి యొక్క సాంద్రత పంటలకు సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకోవచ్చన్నారు. 26రకాల పంటలకు వానాకాలం, రభీ సీజన్లో ఏ పంటలు వేయాలనే అంశం తెలుసుకోవచ్చని తెలిపారు. పంటలపై బీమా సౌకర్యం కల్పించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నామని ఆయన అన్నారు. రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ యస్ వెంకట్రావ్ మాట్లాడుతూ జిల్లాలో రైతు నేస్తం కార్యక్రమంపై విస్తృతంగా రైతులకు అవగాహన కల్పించి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని సంప్రదాయ పంటలకు ప్రత్యామ్నయ పంటలు సాగు చేపట్టి లాభాలను ఆర్జించేందుకు అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని తెలిపారు. రైతుల వ్యవసాయ అవసరాలు, ఎరువులు, విత్తనాల గురించి సవివరంగా రైతు నేస్తం కార్యక్రమం ద్వారా రైతు వేదికలలో ప్రతి మంగళవారం, శుక్రవారం వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి నేరుగా శాస్త్రవేత్తలు రైతులతో ముఖాముఖి నిర్వహించి రైతులకు సలహాలు, సూచనలు అందిస్తారని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు. వ్యవసాయ రంగంలో నూతన వరవడిని తీసుకొచ్చేందుకు రైతు నేస్తం కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మామిడి అనిత అంజయ్య, తహసిల్దార్ మహేందర్ రెడ్డి, డిప్యూటీ సీఈవో శిరీష, ఎంపీఓ దొడ్డి నరేష్ ప్రత్యేక అధికారి రాములు, ఏడిఏ వేణుగోపాల్, పశుసంవర్ధక అధికారి జానయ్య, ఎస్ఐ రవీందర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గడ్డు పరిస్థితి

తిప్పర్తి, మేజర్‌న్యూస్ ః దేశ ఆర్థిక వ్యవస్థ మరింత గడ్డుపరిస్థితిని ఎదుర్కొంటున్నది. కార్పొరేట్లకు ఉద్దీపన వంటి ప్యాకేజీలు ప్రకటించినా ఇప్పట్లో ఎగబాకే సూచనలు కనిపించడం లేదు. రెండురోజులక్రితం వెల్లడైన అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ(ఐఎంఎఫ్) నివేదికలో భారత్ ఆర్థిక వ్యవస్థ తాము ఊహించిన దానికంటే ఎక్కువగా మందగించిందని తేల్చింది. తాజాగా భారతీయ రిజర్వు బ్యాంక్(ఆర్‌బీఐ) గవర్నర్ శక్తికాంతదాస్ కూడా ఆర్థిక సంక్షోభం ఇంతగా దిగజారుతుందని తాను అనుకోలేదని అన్నారు. అంటే సంక్షోభ తీవ్రత ఎంత ఆందోళనగా ఉందన్నది తెలుస్తోంది. ఇక ఈ పరిస్థితిని చక్కదిద్దడం తనవల్ల కాదన్న అభిప్రాయానికి దాస్ వచ్చేశారు. వాస్తవానికి వృాఎద్ధిరేటు ఐదు శాతానికి పడిపోవడం ఆశ్చర్యంగా ఉందని శక్తికాంతదాస్ నోటివెంట అలాంటి మాటలు రావడాన్ని బీజేపీ పెద్దలు ఊహించి ఉండరు. ఎందుకంటే ఏరికోరి శక్తికాంతదాస్‌ను ఆర్‌బీఐ గవర్నర్‌గా ప్రధాని మోడీ తెచ్చిపెట్టుకున్నారు. ఇప్పుడు ఆయన కూడా చేతులెత్తేయడం గమనార్హం. సంక్షోభాన్ని గట్టెక్కిస్తారని ఆశించిన బీజేపీ నేతలకు ఆర్‌బీఐ గవర్నర్ వ్యాఖ్యలు రుచించకపోయి ఉండొచ్చు. ఎంతోకొంత పడిపోతుందని అంచనా వేశాం తప్ప ఇంత తక్కువగా ఉంటుందని అనుకోలేదని వృాఎద్ధిరేటును చూసి ఆయన ఆశ్చర్యపోవడంలో వింతేమీ లేదు. కేంద్రంలోని కార్పొరేట్ వింగ్‌లో ఆర్థిక సెక్రటరీగా గుర్తింపు తెచ్చుకున్న శక్తికాంతదాస్‌కు ఆర్థిక పరిస్థితి గురించి ముందుగానే అంచనా లేదనుకోవడం అమాయకత్వమే అవుతుంది. ఆయన మోడీకి నమ్మినబంటు. ప్రస్తుత పరిస్థితుల్లో మందగమనాన్ని అంచనా వేసి చెప్పడం కష్టమేనని చెప్పిన గవర్నర్.. రెండో త్రైమాసికంలో వృాఎద్ధి మరింత కుంగిపోయే అవకాశం ఉందని చెప్పకనే చెప్పారు. అయితే, ఉద్దీపన చర్యలతో దేశ ఆర్థిక వ్యవస్థ తిరిగి వేగంగా వుంజుకుంటుందన్న ఆశ ఆయనకు ఏ కోశానా లేదు. పొమ్మనలేక పొగపెట్టినట్టుగా రఘురామ్‌రాజన్‌ను, ఉర్జిత్‌పటేల్‌ను తప్పుకునేలా చేసిన మోడీ సర్కార్ శక్తికాంతదాస్‌ను అలా సాగనంపుతారని అనుకోలేం.

కార్పొరేట్ అనుకూల నిర్ణయాలే ప్రస్తుత ఈ పరిస్థితికి కారణం. నోట్లరద్దు, జీఎస్టీలు ఆర్థికరంగాన్ని మరింత ఆందోళనలోకి నెట్టేసాయి. ఈ విధానాలు చిన్న వ్యాపారులు, అసంఘటిత రంగాలను కుప్పకూల్చాయి.. కనీస వేతన చట్టం అమలుగాక పోవడం, ఉపాధి తగ్గడం, ఉద్యోగాలు పోవడం జరుగుతున్నాయి. కార్పొరేట్లకు, పారిశ్రామికవేత్తలకు లక్షల కోట్ల రుణాలివ్వడం వల్ల బ్యాంకులు దివాళా తీశాయి. ఎల్‌ఐసీ, బీఎస్ఎన్ఎల్, ఎయిర్ ఇండియాలను అమ్మకానికి పెట్టింది. అందులో భాగంగానే భారత్ పెట్రోలియం సంస్థను అమ్మేయడానికి రేటు కూడా ఖరారు చేసింది. ఆఖరుకు రక్షణ సంస్థలనూ ప్రయివేటీకరించేందుకు సిద్ధమైంది. బొగ్గులోనూ విదేశీ పెట్టుబడులకు ఆహ్వానం పలికింది. ప్రస్తుత సంక్షోభానికి, ప్రజల మధ్య అసమానతలు పెరగడానికీ ప్రధాన కారణం ప్రభుత్వరంగాన్ని విస్మరించి ప్రయివేటు పెట్టుబడులకు అనుమతించడమేనన్నది.

# ఎల్ఆర్ఎస్‌కు వ్యతిరేఖంగా బీఆర్ఎస్ పార్టీ ఆందోళనలు



భువనగిరి మేజర్‌న్యూస్ఃబీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటిఆర్ ఆదేశాల మేరకు ఎల్ఆర్ఎస్‌కు వ్యతిరేఖంగా బుదవారం స్దానిక బాబు జగ్జీవన్‌రావు చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమమును చేపట్టి ,అనంతరం ఆర్‌డివో కార్యలయంలో వినతి పత్రంను ఇచ్చారు.ఈ కార్యక్రమమునకు జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి పాల్గోని మాటలాడుతు గతంలో అధికారంలో లేనప్పుడు ఎల్ఆర్ఎస్‌కు వ్యతిరేఖ మాటలాడిన కాంగ్రేస్ నేతలు అధికారంలోకి వచ్చిన తరువాత ఎల్ఆర్ఎస్‌ను తీసుకురావడం నమ్మక ద్రోభం అని అన్నారు.లబ్దిదారులకు ప్రభుత్వమే ఉచితంగా భరించాలని లేనిచో రానున్న రోజులలో బీఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో లబ్దిదారులతో కలసి పెద్ద ఎత్తున్న ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమములో జడల అమరేందర్ గౌడ్,అంజనేయులు జెడ్‌పిటిసి బీరు మల్లయ్య, చింతల కిష్టయ్య,పాండు,సుధాకర్‌రెడ్డి,కిరణ్ కుమార్, పట్టణ ప్రదాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి,ఓం ప్రకాశ్,కౌన్సిలర్ పంగరెక్క స్వామి, గోపాల్, సూరపల్లి రమేష్ తదితరులు పాల్గోన్నారు.

**మునుగోడు :** ప్రభుత్వం ఉచితంగా ఎల్ఆర్ఎస్‌ను అమలు చేయాలి అని



మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారత రాష్ట్ర సమితి పార్టీ పిలుపు మేరకు బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎల్ఆర్ఎస్ విషయం లో కాంగ్రెస్ పార్టీ వైఖరిని నిరసిస్తూ మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ పేరుతో కొన్ని వేల కుటుంబాలపై అధిక భారం మోపుతుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఉచితంగా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఉచితంగా ఎల్ఆర్ఎస్ ను అమలు చేయని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ అండగా ఉండి పోరాడుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామీ యాదవ్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు పాల్వాయి స్రవంతి, నారాయణపురం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తుల లక్ష్మయ్య, చండూరు జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం, మార్రిగూడ జడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి,చండూరు మున్సిపల్ చైర్మన్ తోకల వెంకన్న,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మునగాల నారాయణరావు,గుర్రం వెంకటరెడ్డి , పోలగోనీ సైదులు, మునుగోడు బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పగిల్ల సతీష్, పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, బోయపర్తి సురేందర్, వివిధ మండలాల నాయకులు ,పార్టీ ప్రజా ప్రతినిధిలు నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**యాదగిరిగుట్ట :** ఎల్ఆర్ఎస్' పై కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ




రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ ధర్నాలు ఎల్ఆర్ఎస్ విషయంలో కాంగ్రెస్ సర్కారు అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరికి నిరసనగా బుధవారం రాష్ట్రవ్యాప్త ధర్నాలకు బీఆర్ఎస్ పార్టీ పిలుపునిచ్చింది. ఆ మేరకు ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునిత మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలేరు తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ఎల్ఆర్ఎస్ పేరిట ఫీజుల వసూలును నిలిపి వేయాలంటూ ఎమ్మార్వోకి వినతిపత్రం సమర్పించారు.

**తుంగతుర్తి :** లేఅవుట్ రెగ్యులరైజేషన్ కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు వసూలు




చేయడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగాచేపట్టిన నిరసనలో భాగంగా బుధవారం నియోజకవర్గస్థాయిలోని బి ఆర్ఎస్ నాయకులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టినారు. ఈ సందర్భంగా పలువురు బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ బి ఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ నాయకులు ఎల్ఆర్ఎస్‌కు ఫీజులు కట్టవద్దని నేడు అధికారంలోకి రాగానే ఎల్ఆర్ఎస్‌కు ఫీజులు కట్టాలని అనడం సరైనది కాదని అన్నారు. ప్రభుత్వం ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా చేయాలని, ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో 13 పథకాలతోపాటు ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన 420 హామీలను అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో తాటికొండ సీతయ్య, ఏస్ఏ.రజాక్, గుండగాని రాములు గౌడ్, సోమేశ్ గౌడ్, పులుసు వెంకటనారాయణ గౌడ్, కడారి దాసు, ఉప్పలయ్య, మణి, వెంకన్న, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**నల్గొండ టౌన్ :** ఎల్ఆర్ఎస్ పై ఉప ముఖ్యమంత్రి భట్టి మాటలు వట్టి




మాటలయ్యాయని ఉత్తమ్ కుమార్ ముచ్చట ఉత్త ముచ్చటేనని జడ్పీ ఛైర్మెన్ బండా నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ఎద్దేవా చేశారు. బారుకు వెళ్ళడమే తెలిసిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గతంలో ఎల్ఆర్ఎస్ పై కోర్టుకు వెళ్ళారని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం 20 వేల కోట్ల దోపిడీకి కుట్ర చేస్తే ఎక్కడకి పోతాడో చెప్పాలని వారు ప్రశ్నించారు. ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా అమలు చేయాలని క్లాక్ టవర్ సెంటర్లో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు స్థానిక బీఆర్ఎస్ నాయకత్వం ధర్నా కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పీ ఛైర్మెన్ బండా నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెసు అధికారంలోకి వస్తే ఎల్ఆర్ఎస్ రద్దు చేస్తామని తప్పుడు హామీ ఇచ్చి నేడు అధికారంలోకి రాగానే సామాన్య ప్రజలపై దాదాపు రూ.20 వేల కోట్ల బాదుడుకు కాంగ్రెస్ కుట్ర పన్నిందని వారు మండిపడ్డారు. పై మాట మార్చిన కాంగ్రెస్‌ను బొందపెట్టాలనీ ప్రజలు అనుకుంటున్నారని.. ఇక కాంగ్రెస్ కు గోరి కట్టే సమయం ఆసన్నమైందని అన్నారు. మేము చేస్తే సంసారం.. ఎదుటివారు చేస్తే వ్యభిచారం అన్నట్లు కాంగ్రెసు ప్రభుత్వం రెండు నాల్కల ధోరణిలో వ్యవహరిస్తోందని వారు అన్నారు. ఈ ఉత్తర కుమారుల పాలనలో తెలంగాణ ఎడారిగా మారుతుందని నీళు లేక పొట్టకొచ్చిన పంటలను కాపాడుకునేందుకు రైతులు ట్యాంకర్లతో నీళ్ళు తెచ్చుకుంటున్నారని.. ఇంత జరుగుతున్నా గుంపుమేస్త్రీ ప్రభుత్వం ఏం చేస్తుందనీ వారు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో..రాష్ట్ర పార్టీ కార్యదర్శి.. నిరంజన్ వలి కల్లు గీత కార్పొరేషన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్ ,కనగల్ ఎంపీపీ కరీం పాషా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, చీర పంకజ్ యాదవ్ బొర్ర సుధాకర్ మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మాజీ జడ్పిటిసి తండు సైదులు గౌడ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, సీనియర్ నాయకులు బక్క పిచ్చయ్య, ఫరీదొద్దీన్, జమాల్ ఖాద్రి, మైనం శ్రీనివాస్, నార బోయిన బిక్షం పెతిక ఉమామహేశ్వర్ కౌన్సిలర్ లు యామా కవిత దయాకర్, మారగొని గణేష్.. పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, కార్యదర్శి సందినేని జనార్ధన్ రావు తిప్పర్తి నల్గొండ కనగల్ మండల పార్టీ అధ్యక్షులు పల్ రెడ్డి రవీందర్ రెడ్డి అయితగొని యాదయ్య దేప వెంకటరెడ్డి.. ఎంపీటీసీలు, సందీప్ రెడ్డి, వెంకట్ రెడ్డి, పిన్నపరెడ్డి మధుసూదన్ రెడ్డి, దొంతం ఇంద్రసేన రెడ్డి, సుంకి రెడ్డి వెంకట్ రెడ్డి కందుల లక్ష్మయ్య తవిటి కృష్ణ, బడుపుల శంకర్ వనపర్తి నాగేశ్వరరావు, గాలి రాధిక కంచర్ల విజయ పలువురు ఎంపీటీసీలు మాజీ సర్పంచులు ముఖ్య నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ప్రాథమిక పాఠశాల 70వ వార్షికోత్సవం

చిలుకూర్ మేజర్ న్యూస్ః
మండల కేంద్రంలోని జెర్రిపోతుల గూడెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల 70వ



వార్షికోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎందరో మహానుభావులు తీర్చిదిద్దిన పాఠశాల 70వ సంవత్సరంలో అడుగెపెట్టిన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్య అతిధిగా క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు తేజారం పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి పాఠశాల గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి లక్ష్మారెడ్డి, గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు, షరీఫ్, ముద్దిరెడ్డి వెంకట్‌రెడ్డి, అంబటి మోహన్‌రావు, విద్యార్థులు, గ్రామ ప్రజలు , తదతరులు పాల్గొన్నారు.

# పిఏసిఎస్‌ను సందర్శించిన నాబార్డ్ బృందం



చిలుకూర్ మేజర్ న్యూస్ః
మండల కేంద్రంలోని పీఏసిఎస్‌ను నా బార్డ్ అధికారులు బుధవారం సందర్శించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పిఏసిఎస్‌లు అన్ని కంప్యూటర్ కరణ చేశారని, చిలుకూరు పిఏసిఎస్ దీర్ఘకాలిక, స్వల్పకాలిక, బంగారు ఆభరణములు తాకట్టుపై లోన్స్

ఇవ్వడంపై ఉమ్మడి జిల్లాలోనే మొదటి స్థానంలో ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో సోమనాథ్ భట్రాజీ, ఎస్ సత్యనారాయణ, ఎం. విన య్ కుమార్, సుధాకర్, ఏ. జనార్ధన్, లక్ష్మీ నారాయణ, కొండ సోమయ్య, కొడారు రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.


# పదవ తరగతి విద్యార్థులకు పెన్నులు, ఫ్యాడ్లు పంపిణీ




చిలుకూర్ మేజర్ న్యూస్ః
మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆమేషా ఫౌండేషన్ తరపు నుంచి పదవ తరగతి పరీక్ష రాయబోయే విద్యార్థిని విద్యార్థులకు ఆయేషా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఇమ్రాన్ ఫ్యాడ్లు, పెన్నులు బుధవారం అందించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా చిలుకూరు ఎస్సై రాంబాబు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. ఇట్టి కార్యక్రమాన్ని మండల వ్యాప్తంగా నిర్వహిస్తామని ఆయేషా ఫౌండేషన్ అధ్యక్షుడు ఇమ్రాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు కర్ణాకర్ రెడ్డి, షేక్ షరీఫ్, జానీ పాషా, గుండు వీరబాబ, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి కోట అభివృద్ధికి రూ॥ 69కోట్లు మంజూరు

### – టూరిజం అధికారి కే. ధనంజనేయులు



భువనగిరి, మేజర్‌న్యూస్ః భువనగిరి పట్టణంలోని కోట అభివృద్ధి పరచడానికి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా స్వదేశి దర్శన్ 2.0 స్కీం కింద మొదటి విబుతగా 69కోట్లను మంజూరు జరిగినట్టు జిల్లా టూరిజం శాఖ అధికారి కే. ధనంజనేయులు తెల్పారు. ఈ సందర్భంగా ఈనెల 7వ తేదిన ఉదయం 11గంటలకు ప్రదాన మంత్రి నరేంద్రమోడి వర్చువల్ మోడ్ ద్వార ఈ కార్యక్రమమును ప్రారంబిస్తారని తెల్పారు. ఈ కార్యక్రమము జిల్లా కలెక్టర్ కార్యలయంలోని మీటింగ్ హల్‌లో ఎల్‌సిడి ప్రోజెక్టర్ ద్వార నిర్వహిస్తునట్టు తెల్పారు. ఈ కార్యక్రమమునకు జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులు, అనధికారులు, యువత, పర్యాటకులు పాల్గోనుచున్నారని తెల్పారు.

# ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి చేతుల మీదగా కరపత్రం ఆవిష్కరణ



భువనగిరిటౌన్, మేజర్‌న్యూస్ ః భువనగిరి పట్టణంలోని శ్రీ పచ్చలకట్ట సోమేశ్వర ఆలయంలో శివరాత్రి బ్రహోత్సవాల సందర్భంగా కరపత్రంను బుదవారం స్దానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి, భువనగిరి మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మున్సిపాల్ కమీషనర్ రామాంజనేయులు రెడ్డి చేతుల మీదగా ఆవిష్కరించారు. ఈ సందర్బంగా అధికారులతో కలసి శివాలయంలో బ్రహోత్సవాల సందర్బంగా ఏలాంటి సమస్యలు తలేత్తకుండ న్ని చర్యలు తీసుకోవాలని తెల్పారు. ఈ కార్యక్రమములో భువనగిరి పట్టణ కాంగ్రేస్ అధ్యక్షులు కూర వెంకటేష్, ఆలయ పూజారి కప్పగంతుల నాగరాజు శరమ్మ, దేవరకొండ నర్సింహ చారి, కొల్లూరి రాజు, పిట్టల బాలరాజు పాల్గోన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



భూదాన్‌పోచంపల్లి, మేజర్ న్యూస్ : పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు బుధవారము బోధన్ పోచంపల్లి మండల పరిధిలోని మామిళ్ళగూడెం గ్రామానికి చెందిన పలస మోని లావణ్యకు శస్త్ర చికిత్సకు గాను సీఎం సహాయ నిధి నుండి మంజూరైన రూ.లక్ష యాభై వేల ఎల్‌ఓసి చెక్కుని హైదరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో బాధితకుటుంబానికి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమ ము, అభివృద్ధి ముఖ్య లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బాలు, నాయకులు వెంకటేష్ పాల్గొన్నారు.

# రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మంత్రి, ప్రభుత్వ విప్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు నేస్తం పై వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర రోడ్లు భవనాల, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ అలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గోన్నారు. రైతులకు ఆధునిక సాంకేతిక విధానాలపై అవగాహన కల్పించడం, రైతుల కోసం ఈ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ఈ రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

# అంతఃరాష్ట్ర డీజిల్ దొంగల అరెస్ట్

*నల్గొండ జిల్లా బ్యూరో*





గత కొన్ని రోజులుగా నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో రహదారుల వెంబడి పార్క్‌చేసి ఉన్న లారీల నుండి డీజిల్ దొంగతనాలకు పాల్పడుతున్న ఆరుగురు ముఠా సభ్యులను అరెస్ట్‌చేసిన జిల్లా పోలీస్. వీరి వద్ద నుండి 6 లక్షల రూపాయల నగదు, 700 లీటర్ల డీజిల్ మూడు ఇన్నోవా వాహనాలు ఒక జైలో వాహనం స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ అయిన వారు బాణవత్ బాలసద్దునాయక్, బాణవత్ గోవింద నాయక్, మేరజూత్ శ్రీను, ముడావత్ వెంకటేశ్వర్లు, వద్య రాజు నాయక్, మేరజూత్ బాబ్రీ నాయక్‌లు గా గుర్తించారు. ఇట్టి కేసులను చేదించి ప్రజలకు పోలీస్‌లపై మరింత నమ్మకం కలిగేలాచేసిన వాడపల్లి ఎస్ఐ, వారి సిబ్బందిని ఎస్పి అభినందించడం జరిగింది.

# వేసవిలో తాగు నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి

### ఎంపిడీఓ ఇమామ్

నడిగూడేం, మేజర్‌న్యూస్: వేసవి లో తాగు నీటి ఎద్దడి నివారణ కు చర్యలు చేపట్టాలని ఎంపిడీఓ ఇమామ్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయం లో అధికారులతో నీటీ ఎద్దడి నివారణ చర్యల పై సమీక్ష నిర్వహించారు. వేసవి తీవ్రత తో భూగర్భజాలలు అడుగంటి పోతున్నాయని మిషన్ భాగీరథ ద్వారా గ్రామాలకు నీటి సరఫరా చేయాలని కోరారు. అవషరం ఉన్న చోట రూరల్ వాటర్ స్కీం లో భాగంగా రైతుల వద్ద నుండి బోర్లు అద్దెకు తీసుకొని నీటి సరఫరా చేయాలన్నారు. ఈ సమావేశంలో తాసిల్దార్ హేమా మాలిని, ఆర్ డ బ్యూ ఎస్ ఏఈ, మిషన్‌భగీరధ వాటర్ గ్రీడ్ ఏఈ, స్పెషల్ ఆఫీసర్లు పంచాయితీ అధికారులు పాల్గొన్నారు.



# నేటి నుంచి భైరవునిబండ జాతర



శాలిగౌరారం మేజర్ న్యూస్ ః భైరవునిబండ శివారులో స్వయంభువుగా బండపై వెలసిన గంగా భవాని సమేత ఉమామహేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 7 నుంచి 11 వరకు మహాశివరాత్రి సందర్భంగా బ్రహ్మోత్సవాలు నిర్విహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

### ప్రజాపాలన సేవా కేంద్రాలలో

# లబ్దిదారుల దరఖాస్తులలో సవరణలు జాగ్రత్తగా చేయాలి

### జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన

*నల్గొం జిల్లా బ్యూరో*



బుధవారం ఆమె తిప్పర్తి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. గృహజ్యోతి పథకం కింద జీవో విద్యుత్ బిల్లు, ఎల్పిజి కనెక్షన్ కింద 500 రూపాయలకు సిలిండర్ పొందేందుకు సేవా కేంద్రానికి వచ్చిన లబ్దిదారులతో కలెక్టర్ నేరుగా మాట్లాడారు. జొన్నలగడ్డల గూడెం గ్రామానికి చెందిన ఎం. కోటయ్యతో మాట్లాడుతూ దేనికోసం వచ్చారని అడిగారు. జీరో బిల్లు, 500 రూపాయల ఎల్పీజి కనెక్షన్ కోసం వచ్చానని తెలుపగా ఆ రెండింటికి సంబంధించిన సవరణలను జిల్లా కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించి జీరో విద్యుత్ బిల్లు రసీదును జిల్లా కలెక్టర్ కోటయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జే శ్రీనివాస్, ఎంపిడీవో వెంకటేశ్వర్ రెడ్డి, తహసిల్దార్ స్వప్న, తదితరులు ఉన్నారు.

# నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న కంకణాల వెంకట్ రెడ్డి

చింతపల్లి, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం కుర్మేడు బాగ్యమ్మ పంక్షన్ హాల్‌లో జరిగిన కురంపల్లి గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు ఈరటి. మల్లేష్ కుమార్తె నిశ్చితార్థ వేడుకలో బిఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల. వెంకట్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నరేందర్ రావు, బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు, చింతపల్లి ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు పూల యాదయ్య ముదిరాజ్, నాదిరి శ్రీశైలం, బిఆర్‌ఎస్ పార్టీ జిల్లా నాయకులు కుంభం శ్రీశైలం గౌడ్, గండేటి వెంకటయ్య, ఈరటి రామచంద్రం, పాల రాజు యాదవ్, పాల మారయ్య, ఉడుగుండ్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

